# చారు వసంతం

కన్నడమూలం

**శ్రీ హంపన**

తెలుగు సేత

**గుత్తి చంద్రశేఖరరెడ్డి**

**ఎమెస్కో**

# చారువసంత
# విషయసూచిక


**కథాకాండ**
**1-70**

| | |
|---|---|
| పెంపారు చంపానగరం | 3 |
| చిగురించె కడుపుకోరిక | 10 |
| చారణు చరణములకు వందనము | 14 |
| కడుపు భాగ్యమె పంట | 18 |
| చారుదత్తుని జననం | 22 |
| చాతుర్మాసంపు వర్షం హర్షం | 28 |
| పరిపరి పజ్యాల ప్రాజ్ఞులు | 34 |
| పూలు పరచితి ఖేచరుల సుఖమునకు | 40 |
| ఖేచరుల మత్సర కథనం | 46 |
| పెళ్ళికి ముందుమాట | 56 |
| వివాహోత్సవంలో నివ్వెరపాటు | 62 |




■


**సుందరకాండ**
**71-137**

| | |
|---|---|
| సంసారయోగ ప్రహసనం | 72 |
| ప్రేమ ప్రస్థానమునకు క్రీడావేదిక | 82 |
| చంద్రవీధిలో | 94 |
| ఘుమఘుమలాడె సుగంధం | 106 |
| స్వర్గాన ఇటువంటి చెలిమి దొరకునేమి? | 124 |


■




| | | |
|---|---|---|
| **ఉన్ముఖ కాండ 139-180** | నిదురహారపు యాతన | 140 |
| | తండ్రి వేదన | 156 |
| | అమ్మ ఆరాటం | 162 |
| | సతీమణి సంకటం | 166 |
| | మిత్రావతి స్వగతలహరి | 172 |

■

| | | |
|---|---|---|
| **ఉద్యోగ కాండ 181-276** | పునరుత్థానం | 182 |
| | పీడకల | 190 |
| | సార్థవాహుడు | 218 |
| | పగటివేషాల కాలభైరవుడు | 242 |
| | కపట సన్యాసి | 260 |

■

| | | |
|---|---|---|
| **ద్యావా పృథివి కాండ 277-334** | చీకటి వెలుగులు | 278 |
| | రత్నద్వీప మార్గం | 292 |
| | భువియే స్వర్గం | 310 |
| | సంసార సారోదయము | 326 |



# కథాకాండ



# పెంపారు
# చంపానగరం

ధరణి మండల మధ్యమున దట్టమై యలరు
నేరేడు వృక్షాల పొదరిల్లు జంబూ ద్వీపం
భోగభూమియునై ధరణిలోన వెలుగొందు
మంగళ వీరలక్ష్మి విలాస నికేతనము
చంపానగరమ్ము అంగదేశపు కటకమ్ము
ఇలదిగిన అమరావతీ అందాల గూడు
అంగభూమికి కట్టిన పట్టము, తిలకమ్ము
పసిడి కలశము పట్టణ సమూహాల నెలవు
విరాజిల్లు భరతవర్ష మకుటమ్ముదాల్చి
విభవ రాజగృహాన విమలవాహనుడు పతి
సీమ గాంచినదపుడు నెమ్మదపు హరివిల్లు
ఆ రాజు కుడిఎడమల నిపుణులౌ మంత్రులు



# నిడుదహారపు యాతన

హెచ్చుగా సిరితనముగలవరకును వెచ్చగా
బొక్కసము పోగా "నికచాలు
పేదలకు మనకును సీకాయ నూనె యట్లు
ఇపుడె తలుపుతీసి త్రోయుము, చాలు బిడ్డా
చారుదత్తుని పంపించు మింటికి వెంటనె"
"చారుదత్తుడు ప్రాణవల్లభుడు బ్రదుకులో
మిండడుగాడు మనసైన మగడమ్మ నాకు
ఆ మగని కౌగిలింతల సంతసమెక్కుడు
లేత బాలకుల చూడ బోనిక కన్నెత్తి
చారుదత్తు వసంతల బాంధవ్య రాగము
ఎన్నో జన్మలనుండి స్నేహానురాగమ్ము
పల్లవి నీవె పాడుచుంటివిగదమ్మ
అమ్మా వలదు వలదు గెంటివేయకుమతని
చారుదత్తుడు నాకు చంద్రహాసుడు సుమ్ము

ఇక్కడ

"జనియించి దోగాళ్ళ నడచి యౌవనమంది
అందాల అంతిపురి నుండి దరదర లాగుచు
మీసాల జట్టీలు పారనూకిరయ్యయో
నాయింటనే నేడు నాకు స్థానము లేదు
పైబడిన దుర్దశకు నిలుచుత్రాణము లేదు
నిందింప నెదిరింప నైతిక బలము లేదు
ఉప్పు తిన్నవారు నీరు త్రాగనె వలెను"
ఆలోచించెను తా తనకు తానే నిలిచి
తల్లిదండ్రులు, చేబట్టిన పడతిమిత్రయు
ఎదురైన యాతనల నెండకు బడలి యుడికి
అవమానపుపొగ, పేదరికపు పెనుభారము
కూలి, మరలి వచ్చు భావనల దుఃఖపుపోటు
తాళజాలక తడవు సేయక దహించుచును

అదిగో అదిగో ఆహా కొండ వచ్చినద?
భ్రాంతిమాట! అసామాన్య గాత్రపు ఉడుమది
రసమెల్లయునుగ్రోలి పైకెక్క నద్దాని
వాలమును బాలకుడు అమ్మ చెయిపట్టినటు
మునుగు నాతడు తేలెడి పలకను బట్టినటు
పాతబావి గోడను గట్టిగా పట్టుకొని
రాళ్ళు, పెల్లయిటుకల పదును మొనల దిద్దియు
కాళ్ళు నొళ్ళును తరచి ఉడుపులన్నియు చిరిగి
చాల గాసిపడి సాహసి సహించి మీదికి
నెక్కగ పూర్వసాధన యన్నట్లు చివరికి
ఉడుము, పొదవు తోకను వదలక పట్టి బయట
వెలిదీరెనతడు యమపురినుండి జారిన రీతిగా

**చారువసంతం**